## బస్ షెల్టరా? లేక బెల్ట్ షాపా?

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పుంగనూరు బస్ షెల్టర్ నందు అనునిత్యం ఎందరో ప్రయాణికులు వస్తుంటారు, పోతుంటారు. అయితే బస్ షెల్టర్ నందు ప్రతిరోజు ఉదయాన్నే ఒక మహిళా బస్ షెల్టర్‌లో కూర్చోని కర్ణాటక టెట్రాప్యాకెట్లు అమ్ముతుంది. ఈ విషయం తెలిసిన కొందరు ఆవిడను ఏమిచేస్తున్నావని అడుగగా ఏమిలేదని చెప్తుంది. సదరు మహిళా ప్రతిరోజు ఉదయం 6గంటలకే వచ్చికూర్చొని, ఆవిడ కూడా ఒక బ్యాగు తీసుకొని వచ్చి అందులో కర్ణాటక మద్యం అమ్ముతుందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. అంతే కాకుండా ఆవిడ కర్ణాటక మద్యమే కాకుండా, ఆంధ్ర మద్యం కూడా అమ్ముతున్నట్లు సమాచారం. గతంలో కూడా ఈవిడపై అభియోగాలు వచ్చాయి. ఒకసారి పుంగనూరు ఎక్సైజ్ వారు కూడా పట్టుకున్నట్లు, అప్పుడు కొందరు రాజకీయ నాయకులు సపోర్టుతో బయటపడ్డారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మద్యం షాపులు ఏర్పాటు చేసిననూ ఆ షాపులు ఉదయాన్నే తెరుచుకోవు కాబట్టి ఆవిడ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. కావున ఉన్నతాధికారులు బస్ షెల్టర్‌పై నిఘా ఉంచి సదరు మహిళను శిక్షించాలని ప్రయాణికులు కోరుచున్నారు.

## జీవితంలో క్రీడలు కూడా భాగం కావాలి: ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** క్రీడాలతో మానసికోల్లాసం ఆరోగ్యం వస్తుందని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు.



చిల్లకూరు మండలంలోని తీపనూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఓడూరు, తీపనూరు యూత్ ఆధ్వర్యంలో గత 10రోజులుగా క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. సోమవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిథిగా గూడూరు శాసన సభ్యులు విచ్చేశారు. యువ క్రీడాకారులతో కొంచెం సేపు క్రికెట్ ఆడి తనలో ఇంకా క్రీడల మీద ఆసక్తి ఉందని తన క్రీడా శక్తిని చూపించారు. క్రికెట్ ఫైనల్ మ్యాచ్ చూసి అనంతరం ఈరోజు క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహన్ని ఇస్తాయని, శారీరికంగా ఆరోగ్యంగా ఉండేందుకు దోహద పడుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు గుండాల లీలావతి, గుండాల శ్రీనివాసులు, ఓడూరు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాల ద్వారా వైద్య సేవలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం వాకాడు మండల పరిధిలో పశువైద్య శిబిరాలు ప్రారంభమయ్యాయి.



ఈ పశువైద్య శిబిరాలను వాకాడు పశువైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమణయ్య ప్రారంభించారు. మండల పరిధిలోని చిన్న తోట, ఎర్రగాటిపల్లి, చిట్టమూరు మండల పరిధిలోని గునపాటి పాలెం గ్రామాల్లో జరిగిన వైద్య శిబిరాలను వాకాడు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ రమణయ్య పర్యవేక్షిస్తూ, పశువులకు శాస్త్ర చికిత్సలు, పాడి రైతులకు, రైతులకు మందులు పంపిణీ చేశారు. రైతుల ద్వారా విశేష స్పందన లభించినది. వైద్య శిబిరంలో పశువైద్యులు డాక్టర్ సిహెచ్ కృష్ణారావు, శ్రీలక్ష్మి, డాక్టర్ వి శ్రీహరిలు వైద్య సేవలు అందించారు.

## మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన సంవత్సర2025 క్యాలెండర్‌ను తిరుపతి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్యఅధికారి డా.బాల కృష్ణ నాయక్ ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వినయ్, హరి, శ్రీకాంత్, ప్రభు, గోపి, సుమన్, బాలాజీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అడిషినల్ కోర్ట్‌ను త్వరగా ఏర్పాటు చేయించండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులో అడిషినల్ కోర్టును త్వరగా ఏర్పాటు చేయించాలని



పలమనేరు బార్ అసోసియేషన్ నాయకులు పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ రెడ్డిని ఆయన కార్యాలయంలో సోమవారం కలిసి విన్నవించారు. పలమనేరుకు అడిషినల్ కోర్టు కొరకు హైకోర్టు సిఫార్సు చేసిందని కోర్టు మంజూరు అయినప్పటికీ గత ప్రభుత్వంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వరకు వచ్చి పనులు ఆగిపోయాయన్నారు. పుంగనూరు, కుప్పంలలో ఇప్పటికే అడిషనల్ కోర్టులను ఏర్పాటు చేశారని సుమారు 5.500 కేసులు పైగా ఉన్నటువంటి పలమనేరులో అడిషనల్ కోర్టు లేకపోవడంతో 20 ఏళ్లకు పైగా ఉన్న కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వంతో చర్చించి త్వరితగతిన పలమనేరులో అడిషనల్ కోర్టును ఏర్పాటు చేయించాలని వారు కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి, కార్యదర్శి భరకత్, న్యాయవాదులు ఎల్.భాస్కర్, లోకేష్, షరీఫ్, జె.సుబ్రహ్మణ్యం, లక్ష్మణ్, రెడ్డెప్ప, మునిరాజు, సమర్త్, ఇబ్రహీం, సుబ్బారామయ్యలు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

స్పందించి పరిష్కరించే విధంగా చర్యలను తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి జిల్లా ఎస్పీ కార్యాలయానికి 53 ఫిర్యాదులు వచ్చాయి వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు వారికి సంబంధపడిన పోలీస్ స్టేషన్/ సర్కిల్ కార్యాలయాలు/ సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన) రవిమనోహర ఆచారి (శాంతి భద్రతలు), నాగభూషణం (క్రైమ్)లు పాల్గొన్నారు.

## మొదటి లీడర్ వాట కడుతామంటోంది
## రెండవలీడర్ వాట ఎలా?

(మొదటిపేజీ తరువాయి)

సర్పంచ్‌తో వెళ్ళి క్రిమినల్ కేసుకట్టాలని చెప్పటం జరిగింది.ఇది పూర్తిగా డబ్బుల వ్యవహారం కాబట్టి ఇది పూర్తిగా సివిల్ తగాదా ఇందులో పోలీసులు జోక్యం కుదరదు. ఐతే ప్రతి తప్పిదానికి పశ్చాతాపానికి మించిన శిక్షలేదు అంటారు కాబట్టి మొదటి లీదరు నావాటా నేను చెల్లిస్తానని చెప్పిననూ గ్రూపు సభ్యులు వినడం లేదు.గ్రూపు సభ్యులు మొదటి లీడర్ పై క్రిమినల్ కేసు పెట్టడం వలన డబ్బులు తిరిగి వస్తాయా? క్రిమినల్ కేసులు నమోదు చేసిన తర్వాత డబ్బులు తిరిగిరావు.ఐతే గ్రూపు సభ్యులకు ఇక రెండుమూడు రోజులలో మూడవ నోటీసులు వస్తాయి.అప్పుడు బ్యాంకు కు డబ్బులు ఎవరు చెల్లిస్తారు. మొదటి లీడరుపై క్రిమినల్ కేసుపెట్టినప్పుడు రెండవ లీడర్ అందరి బకాయిలు చెల్లించవలసి ఉంటుంది.లేదా గ్రూపు సభ్యులు వ్యక్తిగతంగా చెల్లించాల్సిఉంటుంది.ఒకవేళ ఏపిఎం ద్వారా పోలీసులకు పిర్యాదు చేస్తే గ్రూపు సభ్యులు అందరిపైన కేసునమోదు చేయాలి.లేదా గ్రూపు సభ్యులు మా డబ్బుమాకు ఇప్పించగలరు అని పోలీసులకు తెలియజేస్తే ఈ సమస్య పూర్తిగా సివిల్ మ్యాటర్ అప్పుడు పోలీసులు జోక్యం చేసుకోరు. ఎందుకంటే సివిల్ వివాదాలలో పోలీసులు జోక్యం చేసుకోరాదని అందరికీ తెలిసిన విషయమే,లేదా క్రిమినల్ కేసు గనుక ఏపీఎం పిర్యాదు చేస్తే ఒక ఏడాది నుండి గ్రూపును ఎందుకు సందర్శించలేదని సంఘమిత్ర, కమ్యూనిటీ కో ఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గతంలో పనిచేసిన వాళ్ళకు ఉన్నతాధికారుల నుండి మెమోలు వస్తాయి. గ్రూపు సభ్యులు ఇప్పటికైనా గ్రూపు లీడర్లను ఇద్దరిని కూర్చోబెట్టి చెరిసగం బకాయిలు చెల్లించమని ఒత్తిడితెస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఒకవేళ ఎవరైతే గ్రూపు సభ్యులను ఉసికొల్పారో వాళ్ళను కట్టమని చెప్పాల్సిన అవసరం ఉంది. కావున ఉన్నతాధికారులు దీనిపైన సమగ్ర విచారణ చేసి నిజానిజాలు రాబట్టి ఎవరెవరైతే గ్రూపు లీడర్లు స్వాహా చేశారో 1999 నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం జరిగిన ఆడిట్ రిపోర్టర్ల ఆధారంగా స్వాహ చేసిన ప్రతి గ్రూపు లీడర్ల పైన చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని లేదా వాళ్ళు స్వాహా చేసిన సొమ్ము మొత్తం రాబట్టాలని మొదటి లీడర్ కోరడమైనది.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పెనుమూరులోని స్థానిక పులిగుంటి ఈశ్వర దేవస్థానం పరిసర ప్రాంతంలో సంక్రాంతి పండుగ రోజు నుంచి నిర్వహించిన పులిగుంటేశ్వర క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సోమవారం ఫైనల్ మ్యాచ్ కావడంతో ఈ క్రికెట్ టోర్నమెంట్లో చివరగా పులిగుండు లెవెల్స్ జట్టు, గుంటుపల్లి లెవెల్స్ జట్టు తలపడ్డాయి. పులిగుండు ఈశ్వర క్రికెట్ (సీజన్-6) టోర్నమెంట్ పోటీలు స్థానిక వైకాపా నాయకుడు మహాసముద్రం దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్లో 32 టోర్నమెంట్లు ఆటలు ఆడగా, చివరిగా పులిగుండు లెవెల్స్ జట్టు, గుంటుపల్లి కన్నికాపురం లెవెల్స్ జట్టు తలపడ్డాయి .ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన పులిగుండు లెవెల్స్ జట్టు కు ఎంపీపీ హేమలత, వైకాపా మాజీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా విన్నర్స్‌గా 35,000రూపాయలు నగదు బహుమతి పాటు ట్రోఫీని అందించారు. అలాగే రన్నర్స్‌గా గెలుపొందిన గుంటుపల్లి కన్నికాపురం లెవెల్స్ జట్టుకు 17,500 నగదు బహుమతి పాటు ట్రోఫీని అందించారు. ఈ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గుణ, మ్యాన్ ఆఫ్ ది



సీరియస్ భాను, బెస్ట్ బ్యాట్ మాన్‌గా కిరణ్, బెస్ట్ బౌలర్‌గా జ్యోతిలు నిలవడంతో వారికి బహుమతులు ప్రధానం చేసి అభినం దించారు. క్రికెట్ పోటీలను యువతను, సహకరించిన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు. తనవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుం దని, ఇదే రీతిలో పోటీలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పులిగుంటేశ్వర దేవస్థానం కార్యదర్శి షణ్ముఖ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, చంద్రారెడ్డి, గుంటుపల్లి, కన్నికాపురం గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి :కలెక్టర్




**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయం నూతన గ్రీవెన్స్ హాలు నందు ఈనెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించు ఉచిత పశుఆరోగ్య శిబిరాలకు సంబంధిత గోడపత్రిక లను ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తుంది. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశు పోషణ ఖర్చులు తగ్గించడానికి ఆర్థిక అండను కలగచేయడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. పశుసంవర్ధక సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి ఈ నెల 20వ తేదీ సుండి 31 వ తీది వరకు అన్ని గ్రామలలో పశు ఆరోగ్య శిబిరాలు అవగాహన సదస్సులు నిర్వహించబడునని. ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశు వైద్యులచే పరీక్షించి ఉచితంగా వైద్యం అందించబడును. తేలికపాటి శస్త్ర చికిత్సలు నిర్వహించబడును. ఎదకు రాని, చూలు కట్టని మరియు ఇతర గర్భకోశవ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టరు హిమ వంశీ, డిఆర్ఓ మోహన్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానసికోల్లాసానికి క్రీడలు అవసరం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా చాలా అవసరమని, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. తిరుపతి రూరల్ తుమ్మలగుంట గ్రౌండ్‌లో భాష్యం స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను ఆమె సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ క్రికెట్ ఆడటం వలన ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందని, అలాగే ఏకాగ్రత బాగా పెరుగుతుందని, జట్టు నైపుణ్యాలు సహకారం కమ్యూనికేషన్ ఎన్టీవీ విద్యార్థికి చాలా అవసరమవుతాయన్నారు. అలాగే భాష్యం విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులను చదువుతోపాటు, క్రీడలు కూడా ప్రోత్సహించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్స్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉచిత ఆరోగ్య శిబిరాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ తరపున మండలం లోని అన్ని గ్రామపంచాయతీలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను జనవరి 20 నుండి 30 వరకు నిర్వహించడం జరుగుతుందని,ఇందులో భాగంగా 20 వ తేదిన పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ లోని బాలసముద్రంలో పశుఆరోగ్య శిభిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట్రమణ రాజు ఉచిత పశు ఆరోగ్యశిభిరానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ శిభిరాలలో 2వ విడత గొర్రెలు మరియు మేకలకు ఉచిత నట్టలనివారణ మందును అందిస్తామని, అదేవిధంగా పశువులు,లేగదూడల్లో ఉచిత నట్టల నివారణ మందును పంపిణీ చేయబడునని, పశువులలో గర్భకోస వ్యాధులకు చికిత్సలు, చూడినిర్ధారణ, పరీక్షలు జరిపి మందులను ఇవ్వబడునని, ఈ కార్యక్రమంలో 74 పశువులకు, 110గొర్రెలు మేకలకు వైద్యసేవలుబూటాక్స్ స్ప్రే చేయడమైనదని పశువైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాలీ, గోవర్దన్, నందకుమార్, రెడ్డిప్రసాద్, పాడిరైతులు పాల్గొన్నారు.



## అచ్చమ్మ అగ్రహారంలో పశు వైద్య శిబిరం

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని అచ్చమ్మ అగ్రహారం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు పశు వైద్యాధికారి జి.మోహన కుమారి సూచనలతో సోమవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు మండల పశువైద్య సంచాలకులు డా.వి.శ్రీధర్, జె.వి.ఓ సుధాకర్, కె.జీ అనిల్ కుమార్, సరిత, ఆనంద్ , ముని శంకర్ పాల్గొని,అచ్చమ్మ అగ్రహారం గ్రామంలో ఉన్నటువంటి పశువులకు చికిత్స చేసి, 70 ఆవులకు పైగా వాటికి పిడుదుల మందు పిచికారి చేసి, దూడలకు పశువులకు నట్టల నివారణ మందు తాగించడం, పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పి.చెంగలరాయులు మహిళా అధ్యక్షురాలు కె. సావిత్రమ్మ ,జడ్పిటిసి పద్మజా రెడ్డి గ,ఉప సర్పంచ్ గిరిజమ్మ, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పేదలకు పాస్టర్స్ అసోసియేషన్ తరుపున ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ను కలసిన సభ్యులు దుప్పట్లు అందచేశారు. సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలసిన పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బక్కారత్న శేఖర్ మాట్లాడుతూ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీని ఎమ్మెల్యే పరిచయం చేశారు. ఆయన పిలుపుమేరకు బొకేలు శాలువాలు కాకుండా పేదల కొరకు దుప్పట్లను మా పాస్టర్స్ అసోసియేషన్ అందజేశామన్నారు. పేదలకు దుప్పట్లు అందజేసిన గూడూరుటౌన్, రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన కమిటీని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసి యేషన్ కార్యదర్శి దేవిడ్, కమిటీసభ్యులు ఇస్సాకు, దొరరాజు, యోహాను, విజయకుమార్ పాల్గొన్నారు.



## డీఎస్పీగా గీతాకుమారి బాధ్యతలు స్వీకరణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు సబ్ డివిజన్ పోలీసు అధికారిగా గీతాకుమారి బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఉదయం డిఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ సబ్ డివిజనలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రధమ ప్రాధన్యం ఉంటుందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు అందరూ సహకరించాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు ఇతరత్రా సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా సంబందిత స్టేషన్ అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేస్తున్నడీఎస్పీ రమణ కుమార్ విఆర్ (వేకన్సీ రిజర్వ్)కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ గీతా కుమారిని నియోజకవర్గంలోని సిఐలు, ఎస్ఐలు కలశారు.



# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే బొజ్జల సమీక్ష

### పట్టణ ప్రాంతంలో సుడిగాలి పర్యటన
### ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సోమవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో ముందుగా పట్టణంలోని వారపుసంత ప్రదేశంలో పర్యటించిన బొజ్జల సుధీర్‌రెడ్డి సంతను అభివృద్ధితో ప్రక్షాళన చేసే విధంగా అందుకు తగిన విధంగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ విష్ణు చిరంజీవి ఆదేశించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి, జిల్లా నుండి భారీ ఎత్తున రేణిగుంట వారపు సంతకు ప్రజల రావడంతో, అమ్మకందారులకు మౌలిక వసతులు షాపులు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలకు, వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పనకై పట్టణంలో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రేణిగుంట వారపు సంతను, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రైనేజీ సిస్టంను, అదేవిధంగా రోడ్ల మరమ్మత్తులపై ప్రక్రియపై అధికారులతో కలిసి వీటిపై ఎంత మొత్తంలో అంచనా అనేది అధికారులతో మాట్లాడుతున్నామన్నారు. త్వరలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుకుపోతున్నామన్నారు. అలాగే పట్టణ ప్రాంత ప్రజలకు, బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కరంగా లేకుండా, వర్షంవస్తే నీరు చేరడంపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిపై పూర్తిగా అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలోనే మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామన్నారు. పర్యటనలో పలువురు అర్జీదారుల వినతి పత్రాలు స్వీకరిస్తూ సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఈఓ మణి, ఎలక్ట్రికల్ ఏఈ పుణ్యకోటి, సచివాలయం సిబ్బంది, రేణిగుంట తెలుగుదేశం నాయకులు మండల ప్రెసిడెంట్ ముని చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం, కన్నా రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు, జ్యోతి నారాయణ, గంగమ్మ గుడి చైర్మన్ మల్లికార్జున రెడ్డి, కొరియర్ రవి, దినేష్, బాబు, మేరీ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బైక్‌ను ఢీ కొన్న కారు

### ప్రమాదానికి గురైన వ్యక్తి పరిస్థితి విషమం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** బైక్‌ను కార్ ఢీ కొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి తలకి తీవ్ర గాయలైన ఘటన మండలంలోని దొడ్లవారిమిట్ట 71వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని దొడ్లవారిమిట్ట గిరిజన కాలనీకి చెందిన గొడుగు వెంకటరత్నం తన ఇంటి నుండి భీమవరం వెళ్లారని భీమవరంలో పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో దొడ్లవారి మిట్టకు చేరుకొని రోడ్డు దాటుకుంటున్న సమయంలో శ్రీ కాళహస్తి నుండి నాయుడు పేట వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి అతని బైక్ ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతనికి తలకు తీవ్రమైన గాయం కావడంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని బంధువులకు సమాచారం ఇవ్వడంతో మెరుగైన వైద్యం నిమిత్తం నెల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలిలించారు.ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉంది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ రాఘవయ్య తెలిపారు.



## ఉపాధి విజిలెన్స్ అధికారి తనిఖీ

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల తనిఖీలలో భాగంగా సోమవారం చిత్తూరు జిల్లా ఉపాధి హామీ స్పెషల్ టీం విజిలెన్స్ జిల్లా డీవీఓ శివయ్య కోనాపల్లి గ్రామంలో పర్యటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉపాధి పనులు కల్పించాలని లక్ష్యంతో ఉపాధి పనులను పేద కూలీలు రైతులకు గ్రామాల్లో పనులు కల్పిస్తున్నారు. యదమరి మండలంలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ నిధులు వెచ్చించిన గ్రామపంచాయతీలను ఎంపిక చేసుకుని ఎక్కువగా ఏ పనులు చేపట్టారు, ఆ పనులను తనిఖీల్లో భాగంగా కోనాపల్లిలో తనిఖీ చేపట్టారు. గత కొద్ది రోజులుగా జరిగిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులపై చిత్తూరు జిల్లా స్పెషల్ టీం ఉపాధి హామీ అధికారి శివయ్య పనులు తనిఖీ చేశారు. కోనాపల్లి చెరువులో ఫిష్ ఫండ్, క్యాటిల్ ఫండ్ పనులను పరిశీలించారు. చేసినటువంటి పనులు కొలతలు తీశారు. రెండు పనుల్లో చేసిన పనులు, జంబుక్ రికార్డులు నమోదు చేసిన కొలతలు, ఫీల్డ్‌లో ఉన్న కొలతలను గ్రామంలోని ఉపాధి కూలీలకు అవసరమైన పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ ఓ బాలాను ఆదేశించారు. ఉపాధి పనులు చేపట్టడంలో అవసరమైనచోట పనుల కల్పన, పారదర్శకత పాటించాలన్నారు. ఈ ఉపాధి పనుల తనిఖీల్లో, ఉపాధి హామీ సహాయకులు బాల, జేఈ పరమశివం, టెక్నికల్ అసిస్టెంట్ మధు, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, పాల్గొన్నారు.



# సంక్రాంతి టోర్నమెంట్లో మొలకలపూడి జట్టు విజయం

### మొదటి బహుమతి 20వేలు కైవసం.. రన్నర్‌గా తన్నమాల జుట్టు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సంబరాల్లో భాగంగా చిట్టమూరు మండలం మొలకలపూడిలో సుంకర కృష్ణయాదవ్, దొడ్డగ వెంకటరమణ, టక్కోలు శేఖర్‌ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ఆదివారం సాయంత్రం వరకు కొనసాగిన టోర్నమెంట్ ఫైనల్లో తన్నమాల, మొలకలపూడి జట్లు తలపడగా మొలకలపూడి జట్టు విజయం సాధించి,మొదటి బహుమతి రూ.20వేలు కైవసం చేసుకోగా, తన్నమాల జట్టు రన్నర్‌గా నిలిచి రూ.10వేలు దక్కించుకుంది. టోర్నమెంట్ నిర్వాహకులు చల్లా శ్రీనివాసులు, కల్లూరు గోవర్ధన్ అందించిన సమాచారం మేరకు ఈనెల 12 నుండి 19 తేదీ వరకు నిర్వహించిన టోర్నమెంట్లో 15 వరకు జట్టులు పాల్గొన్నాయి. వారం రోజులు పాటు ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించిన టోర్నమెంట్లో మూడు మండలాలకు చెందిన 15 టీంలు పాల్గొని, తలపడగా ఆదివారం నాయుడుపేట మండలం తన్నమాల, చిట్టమూరు మండలం మొలకలపూడికి చెందిన జట్టులు ఫైనల్‌కు చేరాయి. హొరాహోరీ ఫైనల్ పోరులో మొలకలపూడి జట్టు తనదైన శైలిలో మంచి ప్రతిభ కనబరిచి 2025 సంక్రాంతి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. మొదటి బహుమతి దాతలు సుంకర కృష్ణ యాదవ్, దొడ్డగవెంకట రమణయ్య, టక్కోలు శేఖర్‌లు విజేతలకు 20వేల నగదును అందజేయగా, రెండో బహుమతిని దాతలు తన్నమాల జట్టుకి రూ.10వేల నగదును అందజేశారు. టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన, విజయం సాధించిన జట్టులకు దాతలు సుంకర బాలాజీ, వంక శరత్, బసవనూరు నారాయణలు మెమెంటోల్లను అందజేయగా, మొలకలపూడి టీం కెప్టెన్ చల్ల శ్రీనివాసులు, కమతం గంగాధర్, బూరగ రాకేష్‌లు వసతులు ఏర్పాటు చేసి పర్యవేక్షించినట్లు తెలిపారు.





## పీజీఆర్ఎస్ వినతులు సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3, రెవెన్యూ-1, మెప్మా-1, ప్రధాన కార్యాలయం-1 చొప్పున మొత్తం ఆరు వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి నారయణరెడ్డికి ఘన స్వాగతం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలో జరిగిన ఫ్లెమింగో ఫెస్టివల్‌కు తరలివస్తున్న రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి నారాయణ రెడ్డికి మార్గమధ్యమైన మల్లాం కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, జనసేన ఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్‌లు మంత్రికి ఆనం రామనారాయణరెడ్డికి స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. మంత్రిని సన్మానించిన వారిలో టీడీపీ నాయకులు సన్నారెడ్డి చంద్రారెడ్డి, వేలూరు మురళీకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్ నాయుడు, పెరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, చక్రపాణి, ముత్యాలయ్య, బందిలి సాయి, హైమావతి పాల్గొన్నారు.



## జెఈఈ మెయిన్స్ 2025 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

**- తిరుపతి జిల్లాలో మూడు కేంద్రాలలో 1242 మంది అభ్యర్థులు హాజరు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ నెల 22,23,24,28,29 మరియు 30 తేదీలలో నిర్వహించనున్న 2025 పరీక్షల కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2025 పరీక్షలు 3 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతందన్నారు. 22, 23, 24, 28, 29 తేదీలలో మొదటి షిఫ్ట్ ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12. గం.ల వరకు రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 3 గం. నుండి సాయంత్రం 6 గం.ల వరకు 30 వ తేది రెండవ షిఫ్ట్ 3 గంటల నుండి 6.30 గంటలకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఉదయం 8 గంటల 45 నిమిషాల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల వరకు మాత్రమే పరీక్ష కేంద్రానికి హాజరు కావలి అని తెలిపారు. జిల్లా లో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని మరియు ఈ పరీక్ష కేంద్రాల కు రవాణా శాఖ వారిచే రైల్వే మరియు బస్ స్టేషన్ ల నుండి బస్సు సౌకర్యములు ఏర్పాటు చేయడమైనది మరియు పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, గదులు, త్రాగు నీరు, లైటింగ్ తదితర వసతులు కల్పించాలని రవాణా శాఖ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు దృషి పెట్టాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు.

**పరీక్షా కేంద్రాల వివరాలు:** 1. అయాన్ డిజిటల్ జూ పార్క్, చెర్లోపల్లి, తిరుపతి - 928 2. అయాన్ డిజిటల్ జూ పార్క్, కె ఎం ఎం రామిరెడ్డిగారి పల్లి చంద్రగిరి తిరుపతి- 229 3. ఎన్.బి.కె.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్, విద్యా నగర్ కోట మండలం- 85



## భూములు రీ సర్వే ద్వారా భూములకు భద్రత ఏర్పడుతుంది

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం నాగంపల్లి గ్రామంలో భూముల రీ సర్వే ప్రారంభ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన భూముల అన్యాక్రాంతం. కబ్జాలు తొలగించి పేదవారికి న్యాయం చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రిసర్వే కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు. కార్యకర్తలు అధికారులు. గ్రామస్తులు పాల్గొన్నారు.



## వైభవంగా కుమారస్వామి సన్నిధానం వద్ద వినాయక స్వామి మహా కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన అనుబంధాలయమైన శ్రీ విజ్ఞానగిరిపై శ్రీ కుమారస్వామి సన్నిధానం వద్ద ఉన్న శ్రీ వినాయక స్వామి మహా కుంభాభిషేకం. వాహనాల మండపం మహా కుంభాభిషేకాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో వేద పండితులు,పొరోహితులు పూర్ణాహుతి మహా కుంభాభిషేకాన్నిశాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ లోకేష్ రెడ్డి, ఏ.ఈ.ఓ హేమమాలిని, దేవస్థానం ముఖ్య అర్చక ఎస్ఎంకె శ్రీనివాస్ గురుకుల్. దేవస్థానం ప్రధాన అర సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## స్కిల్ హబ్ కేంద్రంలో యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించమే లక్ష్యంగా ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక "స్కిల్ హబ్ కేంద్రం" మంజూరైనట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూ రులోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా యువతకు అసిస్టెంట్ ఎలక్ట్రిషన్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్ విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 8వ తరగతి, ఆపై విద్యార్హత కలిగిన 15-42 సంవత్సరాల మధ్య ఉన్నవారు ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రోజుకు నాలుగు గంటలు మాత్రమే శిక్షణ ఉంటుందని, శిక్షణానంతరం సర్టిఫికెట్లు జారీ చేయడంతో పాటు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జనవరి 21వ తేదీ నుండి ఈనెల 26వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం ఎన్ ఏసీ స్కిల్ హబ్ శిక్షణ కేంద్రం, ఇరువారం, చిత్తూరు, 9989245224, 9000881066, 9966489502 సంప్రదించాలని కోరారు.



## కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరామర్శించారు. సోమవారం న్యాకయనికట్టు వీధిలో నివాసముండే కార్యకర్తలు ధనలక్ష్మి, మురళీలను వారి గృహాలకెళ్ళి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కయనికట్టు వీధిలో ఏర్పాటుచేసిన ఎస్వీ పెరాలసిస్ క్లినిక్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు వసంత కుమార్, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సినీ దర్శకుడు బాబీ కొల్లి, సినీ సంగీత దర్శకుడు తమన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ దర్శకుడు బాబీ కొల్లి, సినీ సంగీత దర్శకుడు తమన్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల బాబీ మాట్లాడుతూ డాకు మహారాజ్ సినిమా బ్లాక్ బస్టర్ విషయం సం థించింది. స్వామి వారి దయతోనే సినిమా ఘనవిజయం సాధిం చింది. ప్రేక్షక దేవుళ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు., రెండేళ్ల క్రితం వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా బ్లాక్ బస్టర్ అయింది. ఫ్యామిలీ తో కలసి వేకెషన్ కు వెళ్లి తరువాత ప్రాజెక్ట్ పై ప్రకటన చేస్తా అని బాబీ తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ మొదటి నుంచి ఈ సినిమాలో చాలా హెూప్ పెట్టుకున్నాం.అంచనాలు పటాపంచలు చేస్తూ భారీ విజయాన్ని సాధించింది. బాలయ్యకు ఈ ఘన విజయం రావడం శుభ పరిణామం.



## "క్రౌన్"అనేది ఆభరణం కాదు..అది ఒక బాధ్యత

**- మిత్ర ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు**
**- మిస్ ఏషియా గ్లోబల్ 2025 భావన రెడ్డి చిన్నతంబు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** క్రౌన్ (కిరీటం) అనేది..ఒక ఆభరణం మాత్రమే కాదని,అది ఒక బాధ్యత గా తాను గుర్తెరిగి ప్రవర్తిస్తానని మిస్ గ్లోబల్ ఏషియా 2025 విన్నర్, చంద్రగిరి పాతపేట ప్రాంతానికి చెందిన భావన రెడ్డి చిన్నతంబు స్పష్టం చేశారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాజాగా మలేషియాలోని కౌలాలంపూర్ నందు జరిగిన మిస్ గ్లోబల్ ఏషియా 2025 పోటీలలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి టాప్ 20 లో నిలవడం జరిగిందన్నారు. తరువాత జరిగిన రౌండ్లలో విజేతగా నిలిచి స్వదేశానికి రావడం గర్వంగా ఉందన్నారు.మిస్ గ్లోబల్ ఏషియాగా విజేతగా నిలవాలన్నది తన చిరకాల స్వప్నమన్నారు. దీని కోసం ఏకాగ్రతతో కష్టపడి తర్ఫీదు పొందడం జరిగిందని ఆమె వివరించారు. గతంలో మిస్ ఇండియా ఐకాన్ దివా 2023 విజేతగా నిలిచానని గుర్తు చేసుకున్నారు. అనంతరం "మిత్ర ఫౌండేషన్" స్థాపించి తద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఈ క్రౌన్ సాధించిన తరువాత బాధ్యత మరింత పెరిగిందని ఆమె తెలిపారు. మిత్ర ఫౌండేషన్ ద్వారా సోషల్ వెల్ఫేర్ ప్రోగ్రామ్స్, సోషల్ ఎన్విరోన్మెంట్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పచ్చదనం, స్థిరమైన అభివృద్ధి కోసం ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని,దీనికి మిత్ర ఫౌండేషన్ కూడా చొరవ తీసుకుని తమ టీంతో విలైనంతవరకు ప్రభుత్వానికి తమ సహకారం అందచేస్తామన్నారు. దీనికోసం త్వరలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్, అలాగే తాము అభిమానించే మంత్రి కొల్లు రవీంద్రను కలుస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధి పరంగా చేసే ప్రతి కార్యక్రమంలో తాను చొరవ తీసుకుని తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆమె స్పష్టం చేశారు. తాను మిస్ గ్లోబల్ ఏషియా 25 విజేతగా నిలవడానికి నిరంతరం అండదండలు అందజేసిన తన తండ్రి గోపికృష్ణ, తల్లి లక్ష్మి, చిన్నవాడైనా నిరంతరం తనకు తోడుగా ఉండి సపోర్ట్ చేసిన తమ్ముడు కు, నేషనల్ డైరెక్టర్ అర్పితాదేవిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భావనరెడ్డి చెప్పారు. సమావేశంలో పులికంటి మోహన్ రెడ్డి, కోటేశ్వర్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు పులికాట్ ఫ్లెమింగో పక్షుల సందర్శన

**- ఉచిత బస్సుల ఏర్పాటుతో పాటు భోజన సదుపాయం కల్పించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్**




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా యందలి అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరికీ ఫ్లెమింగో పక్షుల గురించి పులికాట్ సరస్సు నందు పక్షుల యొక్క ఆగమనం మొదలగు విషయాలపై తెలియజేయు నిమిత్తం పూర్తిగా ఉచితంగా ప్రైవేటు యాజమాన్య పాఠశాలల బస్సుల ద్వారా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 లో భాగంగా చివరి రోజు అనగా తేది 20-01-25 న తిరుపతి జిల్లాలోని మూడు డివిజన్లు ( తిరుపతి, పుత్తూరు గూడూరు) నుండి సుమారు 3600 మంది విద్యార్థినీ విద్యార్థులు, 370 మంది ఎస్కార్ట్ ఉపాధ్యాయులతో" నేలపట్టు పక్షులు రక్షిత కేంద్రం, అటకాని తిప్ప పక్షులు రక్షిత కేంద్రం, బీములవారిపాలెం, శ్రీ సిటీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల సూళ్లూరుపేట లోని స్టాల్స్" ను అన్నిటిని సందర్శించారు. ప్రతి 10 మంది విద్యార్థులకు ఒక ఎస్కార్ట్ టీచర్ను నియమించి జాగ్రత్తగా తీసుకెళ్లి విద్యార్థులను వారి గమ్య స్థానాల్లో చేర్చడం జరిగింది.




తిరుపతి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ శ్రీ కె వెంకటేశ్వర్ ఆదేశములతో మూడు డివిజన్లు నుండి ఉచిత బస్సులను ఈ సందర్శనకు ఏర్పాటు చేయడంతో పాటు సందర్శించడానికి వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు "బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, దొరవారిసత్రం" ఆవరణ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అందరికీ భోజన వసతిని కల్పించడం జరిగింది. చివరి రోజైన 20-1- 2025న సుమారు 2750 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ భోజన వసతిని ఉపయోగించుకొన్నారు. "నేలపట్టు రక్షిత కేంద్రము " "భీముని వారి పాలెం " మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల సూళ్లూరుపేట గ్రౌండ్ నందు ఏర్పాటు చేయబడిన సాంస్కృతి కార్యక్రమాలు లో భాగంగా క్లాసికల్ డాన్సులు, మిమిక్రీ, గ్రూప్ డాన్సులు అటు విద్యార్థినీ విద్యార్థులను, తల్లిదండ్రులను, వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి సందర్శకులను ఎంతగానో అలరించాయి. కేవలం రాష్ట్రం నుండే కాకుండా చెన్నై మరియు బెంగళూరు రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు ఇక్కడ సందర్శించడం ఒక విశేషం అని శ్రీ కెవిఎన్ కుమార్, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి, తిరుపతి జిల్లా వారు తెలియజేయడమైనది.

# హిందూ సనాతన ఆధ్యాత్మిక ధర్మం విశ్వ వ్యాప్తం కావాలి

**- ఆర్ హెచ్ వి ఎస్ చే డెహ్రాడూన్‌లో విజయవంతంగా ఆధ్యాత్మిక సదస్సు**

**- మార్చిలో తిరుపతి నుంచి అయోధ్య వరకు శ్రీరామ రథయాత్ర**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నుంచి అయోధ్య వరకు మార్చి నెలలో శ్రీరామ రథయాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో డెహ్రాడూన్ లో ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించి హిందూ సనాతన సాధువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్కి భగవాన్, రమేష్ చంద్ర ద్వివేది, నవీన్ చంద్ర శుక్ల మాట్లాడుతూ హిందూ భావజాలాలను, ఆధ్యాత్మికతను, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత నేటి యువతీ యువకులపై ఉందన్నారు. మార్చి నెలలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి నుంచి అయోధ్య వరకు 45 రోజులపాటు శ్రీరామరథ యాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఊరువాడలలో శ్రీరామ నామ భజనలతో శ్రీరామ జెండాను ప్రతి ఇంటి పై ఎగురవేసేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాఖండకు చెందిన ప్రముఖులు వినోద్ చమౌళి, ఖజాందాస్, అనిల్ గుప్తా, పండిత్ సుభాష్ జోషి, విపిన్ జోషి, రమేష్ చంద్ర ద్వివేది, నవీన్ చంద్ర శుక్ల, మహారాష్ట్ర కు చెందిన కల్కిమహారాజ్ జీ,శ్రీ రామానంద సరస్వతి మహారాజ్, బాపూజీ, రాములుజి, రవీంద్రపురి, కృష్ణ కిషోర్, గుండ్రాజు సుకుమార్ రాజు అన్ని రాష్ట్రాలకు చెందిన ముఖ్య ప్రతినిధులు హాజరయ్యారు, హిందూ సనాతన ఆధ్యాత్మిక ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతోందన్నారు. ఇందుకు తగ్గట్టు క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి ధర్మ ప్రచారం కోసం చర్యలు చేపట్టాలన్నారు. గౌరవ్ జైన్, పూజ సింగ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో సంజయ్ గర్గ్, లోకేష్ సింగ్, పూజా సింగ్, సీమ సింగ్, గౌరవ్ జాన్, వినయ్ ప్రజాపత్ నితిన్ జైన్, హరీష్ బిజులవాన్, సిబ్బే శేషు వాన తదితరులకు అయోధ్య శ్రీరామ మందిరం చిత్ర పటం మెమెంటోతో పాటు శాలువా కప్పి రామనామ స్పటిక మాలను వేసి ఘనంగా సన్మానించారు.



మొదటిపేజీతరువాయి....

ఆహారంగా తీసుకొని వాటి సంతతిని పెంపొందించుకొని తిరిగి వాటి సొంత ప్రాంతానికి వెళ్తాయని తెలిపారు. ఈ పులికాట్ పర్యావరణం ఒక విలక్షణమైనటువంటి ఎకలాజికల్ సిస్టమ్ కలిగి ఉంటుందని తెలిపారు. ఈ సరస్సు పర్యావరణం సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ప్లాస్టిక్ వాడకాన్ని ఈ పరిసర ప్రాంతాల్లో వినియోగించరాదని కోరారు పర్యాటకుల సందర్శనార్థం వారికి గైడ్లను ఏర్పాటు చేయడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాటు మౌలిక వసతులు ఏర్పాట్లు కల్పించడం జరిగింది అని తెలుపుతూ ఈ పక్షుల పండుగ మూడవ రోజున కూడా ఇంత అశేష జనసందోహం వచ్చి ప్రకృతిని ఆస్వాదించడం ఎంతో మంచి అనుభూతిని వారికి కల్పిస్తుందని తెలిపారు. కలెక్టర్ బైనాక్యులర్‌తో పక్షులని వీక్షించారు. అంతకుమునుపు సూళ్ళూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని సందర్శించి పర్యాటకులతో మాట్లాడారు. నేలపట్టు పక్షుల పండుగకు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యావరణ విజ్ఞాన కేంద్రం నందు పాల్గొని అక్కడకు వచ్చినటువంటి సందర్శకులతో మాట్లాడుతూ ఇలాంటి ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాటు చేయడం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమం గత నాలుగు సంవత్సరాలుగా చేయలేకపోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండగల ఘనంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు అందుకే ఈ సంవత్సరం ఈ పక్షుల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంక మీదట ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర టూరిజం శాఖ మంత్రికి జిల్లా కలెక్టర్ కి అందరికీ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంను పలు కళాశాలలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు ప్రజలు పెద్ద ఎత్తున నేలపట్టు నందలి ఫేలికాన్ తదితర విలక్షణ పక్షులను వీక్షించేందుకు నేలపట్టుకు తరలివచ్చి వారి అనుభూతిని పంచుకున్నారు. పలువురు మాట్లాడుతూ అక్కడ ఏర్పాటు చేసిన ఆట పరికరములతో ఆటలు, ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి, పర్యావరణ విజ్ఞాన కేంద్రములో ఫోటో ఎగ్జిబిషన్ ను విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, యువత, ప్రజలు అందరూ కలసి ఉత్సాహంగా పాల్గొని పక్షులను వీక్షించుటకు బారులు తీరారు.

నేలపట్టు ప్రాంతం నందు వున్న విదేశాల నుండి వచ్చు రకరకాల పక్షులను చూసేందుకు తిరుపతి నెల్లూరు జిల్లాల నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు



# ప్రకృతి అందాలకు కేరాఫ్ పులికాట్ సరస్సు

పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వచ్చారు. అలాగే పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక నుండి కూడా ఈ పక్షుల పండుగను వీక్షించుటకు చాలా దూరం నుండి కుటుంబ సమేతంగా వచ్చామని పలువురు తెలుపుతూ ఇక్కడ అన్ని ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయని గైడ్ల ఏర్పాటు తో మంచి విజ్ఞానాన్ని అందిస్తున్నారని అలాగే విద్యార్థిని విద్యార్థులకు బోజన వసతి కూడా కల్పించారని కూడా తెలియపరిచారు. ఇతర ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా వచ్చి పక్షులు ఉన్న ప్రాంతాన్ని ఎంతో ఆసక్తికరంగా, ఉత్సాహంగా, సంతోషంగా తిలకించారు. నేలపట్టు ప్రాంతం పండగ వాతావరణంతో నిండిపోయినదని, ఇలాంటి పక్షుల పండుగ వీక్షించే అవకాశాలు చాలా అరుదుగా ఉంటాయని, వారికి ఇలాంటి అవకాశాలు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, పర్యాటక శాఖ మంత్రి కి, స్థానిక ఎమ్మెల్యే కి,జిల్లా జిల్లా కలెక్టర్ వారి యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పలువురు ఈ సందర్భంగా తెలిపారు. నేలపట్టు ప్రాంతానికి విచ్చేసిన విద్యార్థి విద్యార్థులకు యువతకు, ప్రజలకు మౌలిక వసతులైన మెడికల్ క్యాంప్, టాయిలెట్స్,ఉచిత తాగునీరు తదితర వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సంతోషం వ్యక్తపరిచారు. అలాగే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 3000 మంది పైగా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయాలు కూడా కల్పించడం జరిగినదని వారు ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం తీసుకున్నటువంటి ఇటువంటి మంచి నిర్ణయాల వల్ల ఇలాంటి అవకాశం వస్తుందని తెలిపారు. గూడూరు నుండి వచ్చిన మినర్వా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అందులో ప్రదీప్త,రుచిత అనే విద్యార్థులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని మేము చూడలేదని తెలుపుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన మాలాంటి విద్యార్థినీ విద్యార్థులకు చాలా ఉపయోగకరముగా ఉంటుందని వారు తిలకించిన ఈ అనుభూతిని మాటలలో చెప్పలేని మరుపురాని తీయని అనుభూతి అని, ఇలాగే ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలు జరిగితే ఎంతో మంది విద్యార్థులు వచ్చి చూచుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. చాలా సంతోషం ఉన్నాయని పిల్లలకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతి దీని వల్ల వస్తుందని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రజలు మాట్లాడుతూ ఈ కొలనులో పెలికాన్ వంటి ఎన్నో రకాల విలక్షణ పక్షులు వుంటాయని, వాటిని చూడటం చాలా ఆనందంగా ఉందని సుమారు మూడు నాలుగు మాసాలు పక్షులు ఈ ప్రాంతంలో ఉండటం వలన కుంటలలో ఉన్న నీరు, పొలాల మీదుగా ఈ పక్షులు వెళ్ళినప్పుడు వాటి విసర్జిత వ్యర్థాలు సారవంతమైన నత్రజని కలిగి ఉండడం వలన ఈ పక్షులు దేవత పక్షులు అని ఈ ప్రాంత వాసులు అంటుంటారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలాంటి సందర్భాలు రాలేదని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి మంచి నిర్ణయాలతో టూరిజం ఉన్న ప్రదేశాలు బాగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉంటుందని పలువురు ఈ సందర్భంగా వారి స్పందనను తెలియపరచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మరియు మాజీ మంత్రి పరసారత్నం సంబంధిత అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న బోటు షికారు, సాంస్కృతిక కార్యక్రమాలు**

తడ మండలం భీములవారిపాలెం వద్ద ఏర్పాటుచేసిన బోటు షికారు, సాంస్కృతిక కార్యక్రమాలను అధికారులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆఖరి రోజు కావడంతో పర్యాటకులు విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి బోటు షికారులు పాల్గొన్నారు అన్ని శాఖల అధికారులతో పాటు టిడిపి నాయకులు బొమ్మన శ్రీధర్, ఎలుమలై మరియు టిడిపి కార్యకర్తలు ఉన్నారు.





## శ్రీకొండ మల్లీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## సీపీఐ నేత సుబ్రహ్మణ్యంకు శ్రద్ధాంజలి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు సీపీఐ నేత సుబ్రహ్మణ్యంకు సోమవారం ఆ పార్టీ నేతలు నివాళులు అర్పించారు. సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నేతలు తొట్టంబేడుకు వెళ్లి సుబ్రహ్మణ్యం భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, శ్రీకాళహస్తి మండల కార్యదర్శి మించల శివకుమార్, తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాకు శ్రీనివాసులు, రోడ్డ గోపి, నరసింహారావు, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల వేలంపాట ద్వారా రూ.2.91 లక్షల ఆదాయం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీలో చెరువులు వేలం పాట స్థానిక సర్పంచి దనంజయవర్మ, ఈ ఓ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో నగరం చెరువు రూ.1,96,000, స్వామి పాదాల చెరువు రూ.24000, కుమ్మరి గుంట రూ.13500, దొరవారి గుంట రూ.50 వేలు, కసవరాజు గుంట రూ.7500, వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాస్‌తో వెలుగు నింపాలి-ఎంపీడీఓ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని వెలుగు కార్యాలయం నందు గ్రామ సంఘం అసిస్టెంట్‌లకు వలంటీర్ టీచర్స్‌కు ఉల్లాస్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇందిరమ్మ మాట్లాడుతూ గ్రామాలలో ఇప్పటికే గుర్తించిన వయోజనులైన నిరక్ష్యరాసులు ను మీ కుటుంబ సభ్యులు గా భావించి వారికి ఫంక్షనల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత పై పూర్తి స్థాయి లో నేర్పించి ఈ ఉల్లాస్ తో ప్రతి కుటుంబం లో వెలుగు నింపాలని తెలియజేసారు. అనంతరం ఏపీఎం గురుమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువైనది విద్య అని దీని పది మందికి అందించడం మన పూర్వ జన్మ సుకృతం మని తెలియచేసారు, ప్రతి గ్రామంలో ఉల్లాస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలియజేసారు, అనంతరం వాలంటీర్ టీచర్స్ కి ట్రైనింగ్ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీ లు సుధాకర్, పార్వతమ్మ, అరుణ ఎం ఎస్ లీడర్లు, విఓఏలు పాల్గొనడం జరిగింది.

## పశువైద్య శిబిరాలను వినియోగించుకోండి



**పెల్లకూరు, మేజర్‌న్యూస్ :** పశువుల సంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు వైద్య శిబిరాలను మండలంలో ఉన్న పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెంబేడు ఇంచార్జ్ పశు వైద్యదికారి ఎస్.గునశేఖర్ అన్నారు. సోమవారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 20 నుండి 31 వ తేదీ వరకు జరగనున్నట్లు వారు తెలిపారు. ఈ పశు వైద్య శిబిరాలలో ముఖ్యంగా పశు వైద్య చికిత్స, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణి, వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి




**ఏర్పేడు, మేజర్ న్యూస్:** మండలంలో షేర్ జీసస్ వర్డ్ మినిస్ట్రీస్ ట్రస్టు ప్రెసిడెంట్ జోసఫ్ గోవిందవరం పిల్లారిగుంట కాలనీలో ఎస్టి మహిళలకు ఉచితంగా టైలర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ఈ శిక్షణా 3 నెలలు పాటు ఇప్పించి 12 మంది మహి ళలకు ఉచితంగా టైలర్ మిషన్‌తో పాటు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి. గంగమ్మ ఆలయ కమిటీ సెక్రటరీ వెంకటరత్నం. తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలుపు నివారణ పనిముట్లపై రైతులకు శిక్షణ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దండికుప్పం గ్రామ సచివాలయం నందు మంగళవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు కలుపు నివారణ యంత్ర పరికరాల వినియోగం,కలుపు యాజమాన్య పద్ధతులపై శిక్షణా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వనరుల కేంద్రం అధికారులు, పలమనేరు సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, పాల్గొని రైతులకు శిక్షణ, వివిధ పథకాల గురించి తెలియజేస్తారన్నారు. రైతులు,మండల స్థాయి ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఏఓ కోరారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వైభవంగా లేజర్ లైటింగ్ షోలు

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాటు చేయబోయే లేజర్ లైటింగ్ గాలి గోపురం వద్ద ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దేవస్థానం అధికారులతో లైటింగ్స్ ను పరిశీలించారు. శ్రీకాళహస్తి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి నెలలో ప్రారంభమవుతుండడంతో భక్తులకు నేత్రపర్వంగా ఉండేందుకు అనేక మోడల్స్ ను పరిశీలించారు. దేవస్థానం ప్రాంతాలలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెలలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ ప్రాంతాలలు నుండి వచ్చే భక్తులకు నేత్ర సర్వంగా ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నాలుగు మాడవీధులు. సన్నిధి వీధి. నూతన బ్రిడ్జి. పాత బ్రిడ్జి. పొన్నలమ్మ గుడి. భక్త కన్నప్ప కొండ శివపార్వతుల విగ్రహాలు. గాలిగోపురం. దేవస్థానం పరిసర ప్రాంతాలు సుందరీకారంగా లేజర్ లైటింగ్. డెకరేషన్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.









## ఆలిండియా ఏవర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

### - దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నూతన సంవత్సర క్యాలెండర్- 2025 ను ఉమా రామలింగేశ్వర దేవాంగ కళ్యాణ మండపంలో బొమ్మన బ్రదర్స్ అధినేత దేవాంగ అల్ధ్యక్షులు బొమ్మన దుర్గా ప్రసాద రావు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస ఉమా రామలింగేశ్వర, నిత్యాన్నదాన దేవాంగ సత్రం తిరుపతి ప్రధాన కార్యదర్శి జాతీయ గౌరవాధ్యక్షులు నక్కిన చిన వెంకట్రాయుడు, అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు భండారు ఆనంద ప్రసాద్, ప్రధానకార్యదర్శి కాలెపు సత్యన్నారాయణ మూర్తి, ఉమా రామలింగేశ్వర నిత్య అన్నదాన దేవాంగ సత్రం తిరుపతి పాలక మండలి శాశ్వత సభ్యులు కొమ్మన వెంకటేశ్వర రావు, ఉమా రామలింగేశ్వర నిత్య అన్నదాన దేవాంగ సత్రం తిరుపతి వర్కింగ్ ప్రెసిడెంట్ కాలెపు రామచంద్ర రావు, నిత్య అన్నదాన దేవాంగ సత్రం తిరుపతి నిర్మాణ కమిటీ ఛైర్మన్ గంపా సోమలింగేశ్వర రావు,పులి రామచంద్ర, అప్పిని సుధాకర్ , గౌరవబత్తిని ఈశ్వరయ్య, చల్లా పరంధామయ్య, కవతం ఈశ్వరయ్య, జీలగ మునిచంద్ర, చంగల రాయలు. చేనేత సంఘం నాయకులు, కలంకారీ మహిళలు. తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలిలి డాక్టర్ రష్మిత

### - ప్రజల వద్దకే ప్రభుత్వఉచిత వైద్యం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో పానాటూరు గ్రామ పరిధిలో సోమవారం ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ,ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే చంద్రబాబు నాయుడు ఆశయ మని డాక్టర్ తెలిపారు. ప్రతిఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రష్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే తమ వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు80 మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర రష్మిత, శివగామి,మనిమేగల, ప్రియాంక, భారతి, 104 ప్రవీణ్ సిబ్బంది ,రోగులు పాల్గొన్నారు.

## పట్టపగలే నడి రోడ్డుపై ఏనుగు సంచారం

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు రూరల్ మండలంలోని మొసలి మడుగు గ్రామానికి కొంత దూరంలో గుడియాత్తం రోడ్డు దర్గా వద్ద అటు వైపు సాయంత్రం సమయంలో ఓ ఒంటరి ఏనుగు అడవిలోనుంచి రోడ్డు పక్కన వేసిన తాత్కాలిక సోలార్ ఫెన్సింగ్ లను తొలగించి రోడ్డుపై వెళుతున్న సమయంలో రోడ్డు మార్గాన వెళుతున్న ప్రజలు ఈ ఏనుగును చూసి హడలెత్తి పోయారు. ఎంతసేపటికీ రోడ్డుపై నుంచి పోలేదు. కొంత సమయానికి అడవిలోనికి వెళ్ళిపోయింది. ఈ ప్రాంతాల్లో ప్రతినిత్యం ఎక్కడో ఒక చోట పంటలతో పాటు పశువుల షెడ్డును పట్టుపురుగుల షెడ్లను మూగజీవాలను సైతం లెక్క చేయక నష్ట పరుస్తున్నది. ఈ ఒంటరి ఏనుగు వలన చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు సతమతమౌతున్నారు. తాత్కాలిక సోలార్ ఫెన్సింగ్ ను లెక్కచేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగులో ఉన్న ప్రాంతాలలో హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పంటపొలాలపై ఏనుగులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగింది. అదేవిధంగా ఎన్నోసార్లు రైతు సంఘం అధ్యక్షుడు ఉమాపతి నాయుడు అధికారులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు.





### కాణిపాకం గణనాధుని హుండీ

## ఆదాయం రూ:1,80,98 ,986

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో సోమవారం ఉదయం లెక్కించగా 1,80,98,986 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో బంగారు 27 గ్రాములు, వెండి ,961 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 9,525 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా రూ.41,517, వేలు, యుఎస్ఏ 804 డాలర్లు, యుఏఇ 5 దీరామ్స్ ఇంగ్లాండ్ 10 పౌండ్స్, ఈ యురో155 ఈ యూరో, కెనడా 20 డాలర్లు, ఆస్ట్రేలి యా 780, డాలర్స్ ఇయురో, 15 ఇయు రోవంటి ఆదా యం 24 రోజులకు వచ్చినట్లు ఈఓ కె పెంచల కిషోర్ వివరిం చారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓలు రవీంద్ర బాబు, విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, హరి మాధవ రెడ్డి, ప ర్యవేక్షకులు, సిఏఫ్ఓ నాగేశ్వర్ రావు, కోదండపాణి, శ్రీధర్ బాబు, బాలరంగస్వామి, హుండీ ఇన్‌స్పెక్టర్, సుబ్రమణ్యం నా యుడు, సేవకులు, హెూంకార్డ్స్, ఆలయసిబ్బంది పేర్కొన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ శుభ పరిణామం: కిషన్ చంద్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించడం శుభ పరిణామమని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ అన్నారు. సోమవారం వెదురు కుప్పం మండల ప్రజాపరిషత్ కార్యాలయములో సూర్య క్యాలెండర్ ను మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయం తో ఆవిష్కరించారు. నేటి సమాజంలోప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కార మార్గాలను చూపుతున్న విషయంలో సూర్య దినపత్రిక ముందంజలో ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న సూర్య దినపత్రిక ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండలం డిప్యూటీ తహసిల్దారు కోమల, మండల ఈ ఓ పి ఆర్ డి పురుషోత్తం, వెదురుకుప్పం మండల పరిషత్ సూపర్డెంట్ నాగమణి, మండల వ్యవసాయ అధికారి వనిత, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏపీవో ఇందు, సీనియర్ జర్నలిస్టులు పన్నూరు రవి, చిల్లా గోవిందస్వామి, జయ చంద్రారెడ్డి, టిడిపి నాయకులు రమణారెడ్డి, మల్లికార్జున్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాయల్ చెరువు బాలాజీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ చెందిన రాయల్ చెరువు బాలాజీని వైయస్సార్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితుల య్యారు. ఇతనికి పదవి రావడంతో కార్వేటినగరం ఎంపీపీ లత, వైయస్సార్ పార్టీ చెందిన సర్పం చులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా సన్మానించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలో 16 మంది శస్త్ర చికిత్సకు ఎంపిక

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వారాహి గ్రూప్స్ వారి ఆధ్వర్యంలో బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం నిర్వహిం చిన ఉచిత శస్త్రమెగా వైద్య శిబిరం పట్ట ణంలో గల లీనార్డ్ హై స్కూల్ నందు క్యాన్సర్, గుండె, కిడ్నీ, డయాలసిస్, బిపి షుగర్, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీ మెడి కల్ అండ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, సంబం ధిత జబ్బులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో సుమారు 160 మందికి వైద్య సదుపాయాలు కల్పించడం జరిగింది. అందులో భాగంగా 16 మంది శస్త్ర చికిత్సకు ఎంపిక చేయడం జరిగిందని వారాహి గ్రూప్ అధినేత హేమంత్ రాయల్ తెలిపారుఎంపికైన వారికి బెంగళూరులో ఉన్నటువంటి వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఎన్.టి. ఆర్ హెల్త్ కార్డ్ ద్వారా వారికి తగిన శస్త్రచికిత్సలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం, వారాహి గ్రూప్ మెంబర్స్ రాఘవి, వరలక్ష్మి, జయలక్ష్మి, పావన, శ్రీనిధి, మానస, అను, మౌనిక, త్రిలోక్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా ఐ క్యాంపులో పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలం లోని చంద్ర మాకులపల్లి పంచాయ తీలో సోమవారం నిర్వహించిన ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ఉచిత మెగా క్యాంపు నందు టిడిపి మండల అధ్యక్షు డు మాధవరెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా కం టిలో శుక్లములు ఏర్పడిన వారిని ఉచి తంగా పరీక్షించి అవసరమైన వారికి హాస్పిటల్ వారు ఉచితంగా ఆపరేషన్ చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, నాయకులు రాఘవ, చంద్ర, మణి, హరీ, వేణు,లు పాల్గొన్నారు.

## నెత్తంకండ్రిగ ఎస్టీ కాలనీ చిరకాల కోరిక తీర్చిన ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ నెత్తం కండ్రిగ ఎస్టీ కాలనీ వాసులు ఏండ్ల నుండి త్రాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. తమ కాలనీ జనావాసాల మధ్య బోర్ వేయించి తాగు నీరు అందించాలని తమ వద్దకు వచ్చిన ప్రజా ప్రతినిధులను మొర పెట్టుకున్నారు. ఎవ్వరు సమస్యను పరిష్కరించలేదు. గత ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ వద్ద సమస్యను ప్రస్తావిం చగా బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నెత్తంకండ్రిగలో తాగునీటి సమస్యకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పరిష్కారం చూపారు. 4.50 లక్షలతో కాలనీలో బోర్ వేయించి మోటార్ బిగించి 3 ఇంచుల నీరు అందించటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 185 అర్జీలు

### - కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

## బీసీల సమస్యల పరిష్కారానికి కులగణనే కీలకం...

### - బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ పి.షణ్ముగం



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థలు, చట్టసభలలో బీసీలకు సరైన రిజర్వేషన్ల కేటాయింపులు జరపాలన్నా,వారి అన్ని సమస్యలుపరిష్క రింపబడాలన్నా, కులగణనే కీలకమంటూ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జి పి షణ్ముగం పేర్కొన్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకు,ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నా, జాతీయస్థాయిలో రోహిణి కమిషన్ సిఫారసుల మేరకు ఓబీసీల వర్గీకరణ జరపాలన్నా, కుల గణన చేయాల్సిందేనన్నారు. కేంద్రంలో ప్రత్యేకంగా ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి,ఓబిసి సబ్ ప్లాన్ మేరకు,బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక పథకాలు, రాయితీల ద్వారా,ఓబిసి సమాజం ఆర్థిక అభివృద్ధి చెందించాలన్నా, త్వరలో కేంద్రం జరుపబోయే జనగణలలో,సమగ్ర కులగణన చేయుట ఒక్కటే పరిష్కారమని షణ్ముగం అన్నారు. పై సమస్యల పైన ఫిబ్రవరి 6వ తేదీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో లిచలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించుచున్నందున ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బీసీ వర్గాలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాను. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఎన్ శంకరయ్య, కిషోర్, వెంకటేష్ ఈశ్వర్ వన్నియ కుల క్షత్రియ సంఘం నాయకులు గణేష్ నాయకర్, శరవణ నాయకర్, యాదవ సంఘం నాయకులు మనోహర్ యాదవ్, బాలాజీ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన టీడీపీ నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్ట ణంలో ఇటీవల రోడ్డు ప్ర మాదంలో గాయపడిన 13 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మునీర్, రాజాలను తెలుగుదేశం పార్టీ నాయకులు మధుసూదన్ రాయల్ పరామర్శించి మీకు ఎప్పుడు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులుఅండగా ఉంటామ న్నారు. ఈ కార్యక్రమంలో నూరుల్లా సయ్యద్ బాషా అజీజ్ అప్రోచ్ బాషా నూర్ భాషా ముబారక్, బాబా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అజీద్



నగరి, మేజర్‌న్యూస్: ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు 2022 బ్యాచ్ కు చెందిన డి.ఎస్పీ లకు పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా నగరి సబ్ డివిజన్ డి.ఎస్పీగా సయ్యద్ మొహమ్మద్ అజీజ్ తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.



## పాడి రైతుల బాగు కోసమే పశు వైద్య శిబిరాలు - ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పేడు మండలం బండారు పల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతులు అభివృద్ధి కొరకు ప్రతినిత్యం ఆలోచించే సీఎం చంద్రబాబునాయుడు పశువుల ఆరోగ్యంగా ఉంటేనే పాడి రైతులకు ఆదాయదాయకం ఆలోచన చేసి ప్రతి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరాలలో ప్రతి ఒక్క పాడి రైతులు వారి పశువుల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. అధికారులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలకు పరిష్కారం చూపండి



**పలమనేరు మేజర్ న్యూస్ :** ఢిల్లీ కేంద్రముగా కొనసాగుతున్న రైతు ఉద్యమం పట్ల ఉదాశీనత తగదని సత్వరం పరిష్కార మార్గం చూపాలని రైతు సంఘాల సమన్వయ సమాఖ్య పేర్కొంది. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు ఎంపీలకు అర్జీలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ వ్యక్తిగత కార్యదర్శికి రైతు సంఘ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ టి.జనార్ధన్, కె.మునిరత్నం నాయుడు, రైతు కూలీ సంఘం కార్యదర్శి ఉమాపతి నాయుడులు, వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుదీర్ఘ ఉధ్యమం నేపధ్యం లో రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్ పి)కల్పించక కేంద్రం పెడచెవిన పెట్టడం దారుణం అన్నారు.. రైతు నాయకుడు దల్లేవాల ప్రాణాలను కాపాడాలని, నూతన మార్కెటింగ్ చట్టాలు రద్దు చేయాలని విద్యుత్ బిల్లును ఉపసంహరించాలని మ్యాంగో బోర్డు ఏర్పాటుకు సత్వరం చర్యలు తీసుకోవాలని ఏనుగుల బెడద నుండి రైతుల ప్రాణాలను కాపాడి పంటలను సంరక్షించాలని వారు పేర్కొన్నారు. రైతు ఉద్యమానికి సంఘీభావంగా ఈనెల 26న రెవిన్యూ డివిజన్ కేంద్రాల వద్ద స్కూటర్ ర్యాలీ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు ఎస్.నాగరాజు, సురేంద్ర, మణి,తదితరులు పాల్గొన్నారు.

# జన సంద్రంగా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం

**సందర్శన కోసం తరలి వస్తున్న జన సందోహం**

**నేలపట్టు పక్షుల రక్షితకేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుదాం**

**ప్రతి ఒక్కరూ నేలపట్టు సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని కోరిన కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్భంగా మూడవ రోజు సోమవారం కూడా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం జన సంద్రంగా మారింది. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడదామని, నేలపట్టు పక్షులు అభయారణ్యాన్ని అందరూ సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. సోమవారం దొరవారి సత్రం మండలం పరిధిలోని నేలపట్టు పక్షుల అభయారణ్యంను కలెక్టర్ సందర్శించి పలువురు విద్యార్థినీ విద్యార్థులు, పర్యాటకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలు వారి అనుభూతి అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లపై వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు. కలెక్టర్ మాట్లాడుతూ పులికాట్ సరస్సు నందు పెలికాన్ పక్షులు చేపలను ఆహారంగా తీసుకొని వాటి సంతతిని పెంపొందించుకొని తిరిగి వాటి సొంత ప్రాంతానికి వెళ్తాయని తెలిపారు. ఈ పులికాట్ పర్యావరణం ఒక విలక్షణమైనటువంటి ఎకలాజికల్ సిస్టమ్ కలిగి ఉంటుందన్నారు. ఈ సరస్సు పర్యావరణం సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ప్లాస్టిక్ వాడకాన్ని ఈ పరిసర ప్రాంతాల్లో వినియోగించరాదన్నారు పర్యాటకుల సందర్శనార్థం వారికి గైడ్లను ఏర్పాటు చేయడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాటు మౌలిక వసతులు ఏర్పాట్లు కల్పించామని తెలుపుతూ ఈపక్షుల పండుగ మూడవ రోజున కూడా ఇంత అశేష జనసందోహం వచ్చి ప్రకృతిని ఆస్వాదించడం ఎంతో మంచి అనుభూతిని వారికి కల్పిస్తుందన్నారు. కలెక్టర్ బైనాక్యులర్‌తో పక్షులని వీక్షించారు. అంతకుముందు సూళ్ళూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని సందర్శించి పర్యాటకులతో మాట్లాడారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంను పలు కళాశాలలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు ప్రజలు పెద్ద ఎత్తున నేలపట్టు నందలి ఫెలికాన్ తదితర విలక్షణ పక్షులను వీక్షించేందుకు నేలపట్టుకు తరలివచ్చి వారి అనుభూతిని పంచుకున్నారు. పలువురు మాట్లాడుతూ అక్కడ ఏర్పాటు చేసిన ఆట పరికరములతో ఆటలు, ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి, పర్యావరణ విజ్ఞాన కేంద్రములో ఫోటో ఎగ్జిబిషన్‌ను విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, యువత, ప్రజలు అందరూ కలసి ఉత్సాహంగా పాల్గొని పక్షులను వీక్షించుటకు బారులు తీరారు. నేలపట్టు ప్రాంతం నందు వున్న విదేశాల నుండి వచ్చు రకరకాల పక్షులను చూసేందుకు తిరుపతి నెల్లూరు జిల్లాల నుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వచ్చారు. అలాగే పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక నుండి కూడా ఈ పక్షుల పండుగను వీక్షించుటకు చాలా దూరం నుండి కుటుంబ సమేతంగా వచ్చామని పలువురు తెలుపుతూ ఇక్కడ అన్ని ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయని గైడ్ల ఏర్పాటు తో మంచి విజ్ఞానాన్ని అందిస్తున్నారని అలాగే విద్యార్థిని విద్యార్థులకు బోజన వసతి కూడా కల్పించారని కూడా తెలియపరిచారు. ఇతర ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా వచ్చి పక్షులు ఉన్న ప్రాంతాన్ని ఎంతో ఆసక్తికరంగా, ఉత్సాహంగా, సంతోషంగా తిలకించారు. నేలపట్టు ప్రాంతం పండగ వాతావరణంతో నిండిపోయినదని, ఇలాంటి పక్షుల పండుగ వీక్షించే అవకాశాలు చాలా అరుదుగా ఉంటాయని, వారికి ఇలాంటి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రికి, పర్యాటక శాఖ మంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకి, కలెక్టర్, వారి యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పలువురు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 3000మంది పైగా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయాలు కూడా కల్పించామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఇటువంటి మంచి నిర్ణయాల వల్ల ఇలాంటి అవకాశం వస్తుందని తెలిపారు. గూడూరు నుండి వచ్చిన మినర్వా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అందులో ప్రదీప్త,రుచిత అనే విద్యార్థులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని మేము చూడలేదని తెలుపుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన మాలాంటి విద్యార్థినీ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలు జరిగితే ఎంతో మంది విద్యార్థులు వచ్చి చూచుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రజలు మాట్లాడుతూ ఈ కొలనులో పెలికాన్ వంటి ఎన్నో రకాల విలక్షణ పక్షులు వుంటాయని, వాటిని చూడటం చాలా ఆనందంగా ఉందని సుమారు మూడు నాలుగు మాసాలు పక్షులు ఈ ప్రాంతంలో ఉండటం వలన కుంటలలో ఉన్న నీరు, పొలాల మీదుగా ఈ పక్షులు వెళ్ళినప్పుడు వాటి విసర్జిత వ్యర్థాలు సారవంతమైన నత్రజని కలిగి ఉండడం వలన ఈ పక్షులు దేవత పక్షులు అని ఈ ప్రాంత వాసులు అంటుంటారన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి సందర్భాలు రాలేదని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి మంచి నిర్ణయాలతో టూరిజం ఉన్న ప్రదేశాలు బాగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉంటుందని పలువురు వారి స్పందనను తెలియపరచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, మాజీ మంత్రి పరసారత్నం, తహసిల్దార్ శైలకుమారి, ఎంపీడీఓ, ఎంఈఓ, దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.





## దేవుని కడప లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లా దేవుని కడపలో గల లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను సోమవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలోని తన ఛాంబర్లో టీటీడీ ఈఓ జె.శ్యామలరావు ఆవిష్కరించారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా 28వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల మధ్య అంకురార్పణ జరుగనుంది. జనవరి 29వ తేదీ ఉదయం 9.30 గంటలకు మీణ లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300లు చెల్లించి గృహస్తులు (ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది. టీటీడీ హిందూ ధర్మప్రచారపరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తిసంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సి సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి తదితర అధికారులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు...** 29-01-2025 ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభ వాహనం, 30న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి పెద్దశేష వాహనం, 31 ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి సింహవాహనం, ఫిబ్రవరి 1వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి హనుమంతవాహనం, 2న ఉదయం ముత్యపు పందిరి వాహనం, రాత్రి గరుడ వాహనం, 3వతేదీ ఉదయం కల్యాణోత్సవం, రాత్రి గజవాహనం, 4వతేదీ ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం, 5వతేదీ ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి అశ్వవాహనం, 6వతేదీ ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంసవాహనం, ధ్వజావరోహణం.



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను బీసీ జాతీయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయండి : డీఆర్ఓ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను డీఆర్ఓ కె.మోహన్ కుమార్ ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని డిఆర్ఓ సమావేశ మందిరంలో ఈనెల 26వ తేదీన చిత్తూరు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో డీఆర్ఓ సమీక్ష నిర్వహించారు. డీఆర్ఓ మాట్లాడుతూ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమ పూర్తి సమన్వయం చిత్తూరు ఆర్డీఓ, ప్రోటోకాల్, సిటింగ్ ఏర్పాట్లు, ఆహ్వాన పత్రికల ముద్రణ పంపిణీ విధులు చిత్తూరు తహశీల్దార్, భద్రతా ఏర్పాట్లు, స్టేజి డెకొరేషన్ విధులు పోలీస్ శాఖ వారు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థుల పాల్గొనేలా బాధ్యత డీఈఓ, ఆస్తుల పంపిణీ కార్యక్రమంను డిఆర్‌డిఏ పీడీ, అత్యవసర వైద్య సేవలను డీఎం అండ్ హెచ్ఓ, పారిశుద్ధ్యం, నీటిసరఫరా విధులను చిత్తూరు మున్సిపల్ కమిషనర్, అగ్నిమాపక వాహనాల ఏర్పాట్లను డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టాల్స్ ఏర్పాటును వ్యవసాయ శాఖ జేడి, సమగ్ర శిక్ష ఏపిసి, హౌసింగ్ పిడి, డిఆర్డిఏ పిడి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి, విస్తృత ప్రాచార ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్ ఏర్పాట్లను సమాచార శాఖ అధికారులు నిర్వహించాలని ఆదేశించారు.



ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్‌బాబు, డ్వామా, డిఆర్డిఏ పిడిలు రవి కుమార్, శ్రీదేవిలు, డిఈఓ వరలక్ష్మి, సమగ్రశిక్ష ఏపిసి వెంకట రమణ, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఇంచార్జ్ పిడి గోపాల్‌నాయక్, డిస్ట్రిక్ట్ ఫైర్‌ఆఫీసర్ పెద్దిరెడ్డి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్ పాల్గొన్నారు.

జనం కోసమే నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## డిజిటల్ వనరుల వినియోగంపై ఒకరోజు శిక్షణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఉపాధ్యాయులకు తెలియజేయడమేమనగా రోజురోజుకు వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికత కారణంగా తరగతిగది బోధనలో ఉపాధ్యాయులు డిజిటల్ వనరులను విరివిగా ఉపయోగించి విద్యార్థులకు అభ్యసనం పట్ల ప్రేరణ పెంపొందించి ఉత్తమ ఫలితాలు పొందవలసి ఉన్నది. ఈ పరిస్థితులలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పనిచేయుచున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లకు జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్), కార్వేటి నగరం నందు "ప్రభావంతమైన తరగతిగది బోధనలో డిజిటల్ వనరుల వినియోగం" అనే అంశంపై ఒకరోజు ప్రాక్టికల్ శిక్షణ నిర్వహించాలని నిర్ణయించినట్లు డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ తెలిపారు. ఈ శిక్షణ పొందడానికి ఆసక్తి కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు కింది గూగుల్ లింక్‌ను ఉపయోగించి తమ పేర్లను 23.01.2025 బుధవారంలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా కోరడమైనది. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే శిక్షణ కార్యక్రమానికి హాజరవటానికి అర్హులు. హాజరయ్యే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రవాణాభత్యము, భోజన సౌకర్యము కల్పించబడును. కావున ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

## రాస్ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కళావేదిక చిత్తూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాఎం కత్తిమండ ప్రతాప్ జన్మదిన వేడుకలను రాస్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు శ్రీ శ్రీ కళావేదిక చేస్తున్న సామాజిక, సాంస్కృతిక సేవలను వివరించారు. శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరణం గిరిబాబు కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కరణం శివప్రసాద్, ఉపాధ్యక్షులు కరణం పురుషోత్తం, మహిళా ప్రధాన కార్యదర్శి కరణం విమల, కార్యదర్శులు గణేష్, పోలూరు జగన్నాథం,మాధురి, వేవయ్య, గోవింద రాజులు, కుమరేశన్ తదితరులు పాల్గొన్నారు.



## హర హర హరేశ్వర స్వామి సేవలో దేవస్థానం మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం దేవాలయ హరహర తీర్థం నూతనంగా వెలసిన శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ హర హరేశ్వర్ స్వామికి ప్రత్యేక అభిషేకంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఊరందూరు విద్యార్థికి ఎమ్మెల్యే బొజ్జల అభినందన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉరందూరు గ్రామం శ్రీకాళహస్యం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వగ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న శ్రీకర్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మకమైన పరీక్ష పే చర్చా కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంపికయ్యాడు. ఈనెల 14. 15.16 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, విద్యార్థులు ఆందోళనలను పరిష్కరించడం మరియు పరీక్షల తయారీపై విలువైన అంతర్దృష్టులను అందించడం దీని లక్ష్యం అని తెలిపారు.



## శివయ్య సేవలో శరత్

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు శరత్ ఐ.ఏ.ఎస్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.



## వినాయక స్వామి మహా కుంభాభిషేకంలో దేవస్థానం మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు అనుబంధం దేవాలయ విజ్ఞానగిరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వినాయక స్వామి మండపం కుంభాభిషేక కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలకృష్ణయ్య, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీవారి సురేష్, కుమార్, ధన, ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# టీటీడీ పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన

### - కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్




**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** టీటీడీ పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. టీటీడీ పరిపాలన భవనం దగ్గరికి రావడానికి కారణం మూడు విషయాలు. సిమ్స్‌లో రోగులు, టీటీడీ అర్చకులు, టిటిడి శాశ్వత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం వచ్చాము. టిటిడి గొప్ప ధార్మిక సంస్థ. వేల మంది ఉద్యోగులు చాలా శ్రద్ధతో పని చేస్తున్నారు. వారందరినీ కాంగ్రెస్ పార్టీ తరఫున అభినందిస్తున్నాను. అలాగే ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి కూడా చాలా బాగా పనిచేస్తున్నారు. వారిద్దరిని కూడా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రపంచంలోనే పెద్ద ధార్మిక సంస్థైన టీటీడీలో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతుంటాయి. విశాల హృదయంతో సర్దుకుపోవాల్సిన అవసరం వుంది. సిమ్స్ లో, మరియు రుయాలో రోగులు కన్నీళ్ళతో ఉన్నారు. నిరుపేద రోగుల కన్నీళ్లను తుడవడమే దైవత్వం. మానవత్వం. మూడు నెలల క్రితం తిరుపతిలో గుండె జబ్బుల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరాను. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏమీ పట్టించుకోలేదు. గుండె జబ్బుల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాను. నష్టాల్లో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్విమ్స్ ఆసుపత్రిని నిలబెట్టింది నేను. (చింతామోహన్) మరియు మన్మోహన్ సింగ్, డాక్టర్ సుబ్రహ్మణ్యం. స్విమ్స్ లో నిరుపేద రోగుల నుంచి డబ్బు కలెక్ట్ చేయడం తప్పు. ధార్మిక సంస్థలో డబ్బుకు ప్రాధాన్యత ఉండకూడదు. ధర్మానికే ప్రాధాన్యత కల్పించాలి. రోగుల కన్నీళ్లను తుడిచేదానికి టీటీడీ ఈవో, అడిషనల్ ఈవోలు చర్యలు తీసుకున్నారు? హైదరాబాదులో క్యాన్సర్ ఆస్పత్రి ఉంది. విభజన తర్వాత ఆ ఆసుపత్రి తెలంగాణకు వెళ్ళింది. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మంచి క్యాన్సర్ ఆసుపత్రి లేదు. అడియార్లో పెద్ద క్యాన్సర్ ఆస్పత్రి ఉన్నది. ఏపీలో లేదెందుకు?? తిరుపతిలో వెంటనే క్యాన్సర్ ఆసుపత్రిని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి. అందరినీ ఆశీర్వదించే అర్చకులను ఆశీర్వదించే వాళ్లు లేరు. మమ్మల్ని ఎవరు పట్టించుకోవడంలేదని టీటీడీ అర్చకులు మనసులో బాధపడుతున్నారు. బహిరంగంగా చెప్పలేకపోతున్నారు. అలిపిరి నుంచి పేరూరు వరకు 400 ఎకరాలు టీటీడీ భూములున్నాయి. ఆ భూముల్లో టీటీడీ ప్రధాన అర్చకులు, అర్చకులు, వేలమంది టిటిడి శాశ్వత ఉద్యోగస్తులకు, వర్కింగ్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికి ఐదేసి సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి. పుత్తూరు దగ్గర ఇచ్చిన ఇండ్ల స్థలాలను క్యాన్సిల్ చేసి, ఉద్యోగస్తులు కట్టిన 3 లక్షలా, ఇరవై వేల రూపాయలు తిరిగివ్వాలని డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన నుంచి రాగానే, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో ఇరువురూ కలిసి చంద్రబాబుతో డిస్కర్షన్ చేయాలి. ముఖ్యమంత్రి కాదనడని నమ్మకం నాకుంది. నిన్న ఎవరో ఒకాయన టీటీడీ గురించి మాట్లాడారు. అలా మాట్లాడ కూడదు. టీటీడీ ధార్మిక సంస్థపై రాజకీయ పార్టీలు పోకూడదు. రాహుల్ గాంధీ పై మరో ఎఫ్ఐఆర్ నమోదు కావడం బిజెపి తెలివి తక్కువతనానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలను గౌరవించాలి. షర్మిల గురించి మీ అభిప్రాయం ఏమిటని విలేకరులు ప్రశ్నించగా, నా మిత్రుడు కుమార్తె షర్మిలపై నేనేమీ కామెంట్ చేయనని బదులిచ్చారు. ఏపీసీసీ రేసులో మీరున్నారా?? అని మీడియా ప్రతినిధి అడిగిన మరో ప్రశ్నకు స్పందిస్తూ... నేను ఏ రేసులో లేనని, నాకు నిరుపేద రోగులు, టీటీడీ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారమే ముఖ్యమని ముక్తసరిగా బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, ముని శోభ, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో మురికి నీరు ప్రవహిస్తున్నా పట్టించుకోరా

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆర్ కె వి పేట పంచాయతీ లో రోడ్డుపై నిరంతరంగా ప్రవహిస్తున్న మురికి ప్రవాహాన్ని అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలల కాలం పూర్తయింది, గత ప్రభుత్వ ఉన్నప్పుడు అభివృద్ధికి నోచుకోని రోడ్లు అండర్ డ్రైనేజీ పైప్లైన్ వీధిలైట్లు పారిశుద్ధ్య కార్మికుల తొలగింపు. ఇలాంటి వాటిపైన ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టి బురద రోడ్లలో చేపలు వదిలి రోడ్లమేటి పులి దండాలు పెట్టి వీధిలైట్లు లేని చోట చీకట్లో ఫోటోలు తీసి ఆర్భాటం చేసినటువంటి కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్య చేపట్టకపోవడం అసలు ఆ సమస్య గురించే ఎత్తకపోవడం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే తీరకపోవడం వాటి వలన ప్రజలు రోగాల, పాలవుతున్న ఏమి తెలియనట్టు వ్యవహరించడం అంతేగాక గత ప్రభుత్వ పాలనలో చెరువులలో చేపల పెంపకం కు వేలం వేసి ఇంతవరకు ఆ సొమ్ము పంచాయతీకి జమ కాకపోవడం ఇలాంటివి చాలా కార్యక్రమాలు అప్పుడు చేయడం జరిగింది దీనిమీద అప్పుడు మాజీ మంత్రి ఎలాంటి స్పందన చేయకపోవడంతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇవన్నీ మేము గ్రామాలలో పూర్తి చేస్తామని చెప్పి ఎనిమిది నెలల కాలం ముగిస్తున్న ఇంతవరకు దాని గురించి తెలుసుకోకపోవడం చాలా విచారకరం దీన్ని కాంగ్రెస్ పార్టీ తరపున మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అభివృద్ధి అంటే ఒక రేషన్ కార్డ్ పారిశుధ్యం కూడా దీనిలో భాగము వీధుల్లో నీళ్లు నిల్వలు ఉన్నాయి వీటి మీద స్పందిస్తారని ఆశిస్తున్నాము. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికేటిని నివారించాలని ఆయన డిమాండ్ చేశారు.



## పెట్రోల్ పోసి నిప్పంటించిన వ్యక్తి అరెస్టు

**పుత్తూరు (పిచ్చాటూరు),మేజర్ న్యూస్:** మండలంలోని అడవి కొడియంబేడులో ఈనెల 17 శుక్రవారం ఉదయం 10 గంటలకు గ్రామ దళితవాడకు చెందిన వెట్టి మనోహర్ 68 అనే వృద్ధుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన చెందిన డేవిడ్ రాజ్ ను ఆదివారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ దళిత వాడకు చెందిన డేవిడ్ రాజ్ కుమారుడు చిన్న తంబి కి బాధితుడు మనోహర్ కి పాత కక్షలు ఉన్న నేపథ్యంలో అంగడి నడుపుతున్న డేవిడ్ రాజ్ అంగటికి సరుకులు కొనడం కోసం వచ్చిన మనోహర్ పై తన అంగట్లో ప్లాస్టిక్ బాటిల్లో నింపి ఉన్న పెట్రోల్ ను పోసి నిప్పంటిచ్చాడు. మంటల బాధకు తట్టుకోలేక బాధితుడు కేకలు వేయడంతో పరిసరాల్లో ఉన్న వాళ్ళు వచ్చి నీళ్లు చల్లి మంటలు ఆర్పారు. స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించడంతో ఆ వాహనం ద్వారా నగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మనోహర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సదరు కేసులో పరారీలో ఉన్న ముద్దాయి చిన్న తంబి ఆదివారం పొద్దు పోయాక ఎస్ ఎస్ బి పేట చెక్ పోస్ట్ వద్ద అనుమానాస్పదంగా సంచరించుతుండడంతో అక్కడే మాటు వేసి ఉన్న పోలీసులు ఎస్సై వెంకటేశ్వర్లు సినీ పక్కిలో చాకచక్యంగా అతని అరెస్టు చేశారు. ముద్దాయి పై అటెం టు మర్డర్ కేస్ ఎఫ్ ఐ ఆర్ అయినట్లు ఎస్సై తెలిపారు ముద్దాయిని సోమవారం ఉదయం సత్తి వేడు జె ఎఫ్ సి ఎం కోర్టు లో హాజరు పరిచారు అనంతరం రిమాండ్ కు తరలించారు. బాదుతిని కుటుంబ సభ్యులు పోలీసులకు అభినందనలు తెలిపారు.





## "ఇండో-నేపాల్ జంప్ రోప్ ఛాంపియన్ షిప్" సాధించిన బీసీఎం విద్యార్థులు

**తిరుపతి (ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్,మంగళంలోని బాలచంద్ర మెమోరియల్ హై స్కూల్(బిసిఎం హై స్కూల్)విద్యార్థులు "ఇండో-నేపాల్ జంప్ రోప్ ఛాంపియన్ షిప్" లో విజయ ఢంకాను మ్రోగించారు.ఈనెల7 నుండి 8 వరకు నేపాల్ లో పోఖారా స్టేడియం వేదికగా ఇండో-నేపాల్ జంప్ రోప్ ఛాంపియన్ షిప్ నిర్వహించారు.ఈ పోటీల్లో బాలచంద్ర మెమోరియల్ హై స్కూల్ విద్యార్థి "అండర్-19 ఫ్రీ స్టైల్ విభాగంలో కె. లసియ బంగారు పతకం" సాధించింది."అండర్ -14 ఎల్ఆర్ఎస్ విభాగంలో వి.వేద్రశ్రీ ,యం.దినేష్ ,టి.అర్.మోనీష్ బంగారు పతకం" సాధించారు.అండర్ -14లో 3 నిమిషాలు ఎండ్యూరెన్స్ విభాగంలో ఆర్.హరిప్రియ బంగారు పతకం" సాధించింది.ఈ ఆనందోత్సవంలో బాలచంద్రా మెమోరియల్ హై స్కూల్ వ్యవస్థాపకుడు కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ..ఇది ఒక గొప్ప మైలు రాయని విద్యార్థులను,వ్యాయామ ఉపాధ్యాయురాలిని అభినందించడం జరిగింది.కరస్పాండెంట్ ప్రియ మాట్లాడుతూ ఇలానే విద్యలోను,ఆటల్లోనూ మీ గమ్యాలను చేరాలని తన ఆనందాన్ని తెలిపారు.ఈ ఆనందోత్సవంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

## తిరుపతి నగరంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

**స్మార్ట్ సిటీ పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న సిటీ ఆపరేషన్ సెంటర్(నగరపాలక సంస్థ కార్యాలయం), మల్టి లెవల్ కార్ పార్కింగ్, శ్రీనివాస సేతు లో పెండింగ్లో ఉన్న సుందరీకరణ, ముదుగునీటి కాలువలు, వినాయక సాగర్ వద్ద పెండింగ్ లో ఉన్న కూరగాయల మార్కెట్, స్విమ్మింగ్ పూల్ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి సోమవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో బాగంగా నగరంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అన్ని అభివృద్ధి పనులకు గడువు ఇవ్వడం జరిగిందని అన్నారు. అన్ని గడువు లోపు నాణ్యతలో పూర్తి చేయాలని అన్నారు. కొర్లగుంటా వద్ద మురుగునీటి కాలువ నిర్మాణంపై ఎక్కువ పిర్యాదులు వస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ. చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, మధు, రమణ, లలిత, వెంకట ప్రసాద్, ఏ.సి.పి. బాలాజి, ఏతీకాం ప్రతినిధి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## పాఠశాలలు ప్రారంభం

**పలమనేరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి సెలవులు ఈనెల 10 నుండి 19 వరకు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది సెలవులు నిన్నటితో ముగియడంతో మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలు పునః ప్రారంభం అయినది. ఈ సందర్భంగా సోమవారం మండల విద్యాశాఖ అధికారులు పి.లీలరాణి, ఎంఈఓ-2 సి బాలసుందరం సారు పట్టణంలోని పలమనేరు పట్టణంలో ని పలమనేరు నార్త్ ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది.ఈ పాఠశాలలో ఇరువురు ఆన్లైన్లో ఉన్న రోలు పాఠశాలలో చదివే విద్యార్థుల రోలు కరెక్టుగా ఉన్నాయా అని పరిశీలించడం జరిగింది.అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని రుచి చేయడం జరిగింది. మధ్యాహ్నం భోజనం రిజిస్టర్లు తాగునీటి వాటర్ ప్లాంట్ ఏ విధంగా పనిచేస్తున్నాయని తెలుసుకోవడం జరిగింది ఎస్ఏ వన్ ఆన్లైన్లో ఎంట్రీ టాయిలెట్స్ సానిటేషన్ మొదలైనవి పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులతో పాటు హెచ్ఎం ఇందిరా సి.ఆర్.ఎం.టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు ఆన్లైన్ పోర్టల్ విధానం ద్వారా దరఖాస్తులు ఆహ్వానం

**- యువతలో నైపుణ్యాభివృద్ధికి..**
**పీఎం ఇంటర్న్‌షిప్ పథకం - జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఐ.ఏ.ఎస్, తెలియజేశారు.దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి.

**"విద్యార్హతల విషయానికొస్తే"**

ఇంటర్న్‌షిప్ స్కీమ్కు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. III నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా BA, BSc, BCom, BCA, BBA, BPharm వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

**"ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం"**

భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్ లో నమోదు చేసుకోవాలి అని కోరారు. https://pminternship.mca.gov.in/ వెబ్సైట్ ద్వారా ఈ ఇంటర్న్‌షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు అని, ఇంటర్న్‌షిప్ జనవరి 10వ తేదీన ప్రారంభమైందని, జనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు.లివయస్సులు: 21–24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ది పొందేందుకు అర్హులు అని, కావున తిరుపతి జిల్లా యువత ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మరిన్ని వివరాల కొరకు ,9988853335, 9160912690, 81435 76866 నంబర్లను సంప్రదించగలరు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, నరసింహులు గారు, జిల్లా ఉపాధి కల్పనాధికారి, శ్రీ.వెంకటరమణ,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఆర్ లోకనాథం, ఏ గణేష్ ప్లేస్మెంట్ ఆఫీసర్, శ్రావణి, హెచ్ఆర్, ఏపీ ఎస్ ఎస్ డి సి,సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి పశువులతోనే రైతులకు ఆర్థిక అభివృద్ధి:ఎం. తిరుమలరెడ్డి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** పాడి పశువులతోనే రైతులకు ఆర్థిక అభివృద్ధి పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అనుపల్లి పంచాయతీ బొప్పరాజు పల్లి గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో పశు సంరక్షణ కోసం పాడి రైతులకు గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని వివరించారు. మొదట విడతగా యర్రవారిపాళ్యం, చిన్నగొట్టుగలు మండలాలతోపాటు,నారావారిపల్లి మెగా పైలెట్ ప్రాజెక్టు నందు రైతులకు గోకులం షెడ్లను మంజూరు చేశారని , రెండవ విడత రామచంద్రపురం మండలంలో కూడా పాడి రైతులందరికీ మినీ గోకులం షెడ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ ఉచిత పశువైద్య శిబిరాలు జనవరి 30వ తేదీ వరకు మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది, పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కుప్పం బాదూరు పశువైద్యాధికారి డాక్టర్ హేమ కుమార్ అన్నారు. పశు వైద్య శిబిరంలో 318 పాడిపశువులకు పిడెదలు నివారణ కోసం స్ప్రే చేయడం, 62 పాడి ఆవులకు ప్రథమ చికిత్స నిర్వహించి, కట్టు సమస్య ఉన్న 23 పాడి ఆవులకు టీకాలు వేసామన్నారు.150 సన్న జవాలకు నటులు నివారణ కోసం మందులు తాపించామన్నారు. 100 గొర్రెలు, మేకలు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి షీపాంక్స్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ కిషోర్, కిరణ్ కుమార్, ఏపీఓ హంస వేణి, టిడిపి నాయకులు చేకూరు జనార్ధన్ చౌదరి, పంతల వెంకటేష్ నాయుడు,సిద్దయ్య యాదవ్, ప్రకాష్ యాదవ్, సోము రాయల్, యోగ, నాగార్జున్ యాదవ్, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, జి మహేష్, కుమార్, బి కోటీశ్వర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయండి

**-జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్**

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని టిడిపి కేడర్ ఎలాగైతే కోరుకుంటుందో..రాష్ట్ర ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ను చేయాలని జనసేన కేడర్ కూడా కోరుకుంటుందని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ అభిప్రాయపడ్డారు.సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వాన్ని కోటి మందికి చేర్చడంలో నారా లోకేష్ కృషి అభినందనీయమన్నారు.టిడిపికి భవిష్యత్తులో రథసారథి లోకేష్ కాబట్టి టిడిపి క్యాడర్ ఆ విధంగా కోరుకోవడంలో తప్పులేదు. అదేవిధంగా తమ జనసేన కేడర్ కూడా గత పదేళ్లుగా తమ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఎదురుచూస్తుండడం కూడా తప్పుకాదన్నారు.తమ దృష్టిలో మెగా బ్రదర్స్ అంటే ముగ్గురు కాదని, చంద్రబాబు నాయుడుతో కలిపి నలుగురు అనే అభిప్రాయంతో ఉన్నామని స్పష్టం చేశారు.పవన్ కళ్యాణ్ సీఎంగా ఉంటే చూడాలని బడుగు,బలహీన వర్గాలన్నీ కూడా కోరుకుంటున్నాయని అన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి,జనసేన అధినేతలు ఎలాంటి ఒప్పందంతో ఎన్నికలకు వెళ్లారో..అదే ఉద్దేశంతో ఆ బంధాన్ని కొనసాగిస్తే మంచిదన్నారు. ఇలా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి అనవసరంగా వైసీపీ నేతలకు అవకాశం కల్పించకండని టిడిపి క్యాడర్ క సూచించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి వైసీపీలో చాలామంది నేతలు జేబులో మైకులు పెట్టుకుని తిరుగుతున్నారని,ఇలాంటి



తరుణంలో వాళ్లకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడానికి చిన్న అవకాశం కూడా ఇవ్వకూడదని అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా మాజీ మంత్రులు పేర్ని నాని,రోజాలు సీక్రెట్ గా మైక్ లు పెట్టుకుని తిరుగుతున్నారు.కాబట్టి కూటమి పార్టీకి చెందిన మూడు పార్టీల నేతలు జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం పై గత రెండు రోజులుగా డ్రోన్ కెమెరాలు తిరుగుతున్నాయి.దీనిపై ఐదు మంది అధికారులతో పరిరక్షణ కమిటీ వేయడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ దేశానికి కావాల్సిన నాయకుడు కాబట్టి ఆయనకు మరింత భద్రత పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఫ్లెమింగో ఫెస్టివల్‌లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట 2025 ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులతో పాటు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## హలో బీసీ ఛలో ఢిల్లీ కార్యక్రమంను జయప్రదం చేయండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 6వ తేదీ నిర్వహించనున్న హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో హలో బీసీ చలో ఢిల్లీ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ షణ్ముగం మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు, రాజకీయ ఆర్థిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 6వ తేదీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్ర రాజు మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.




## మాకు నష్ట పరిహారం ఇప్పించండి

### కరకంబాడి గ్రామస్తులు జనసేన పార్టీ ఇన్చార్జి కోట వినుతకు వినతి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం కరకంబాడి గ్రామస్థులు కడప నేషనల్ హై వే ఎక్స్టెన్షన్ వలన ఇళ్లు, భూములు కోల్పోతున్న వారికి ఇంత వరకు నష్ట పరిహారం డబ్బులు అందలేదని శ్రీకాళహస్తి నియోజకవర్గ%శీ% జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటాని సోమవారం రేణిగుంట పట్టణంలో వారి నివాసంలో కలిసి న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారికి కోట వినుత ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి, జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి నష్ట పరిహారం తొందరగా అందేలా చేస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది.

## కాణిపాకం వరసిద్ధునికి రూ.4లక్షలు విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్ కి 3,00116 రూపాయలు, గోసంరక్షణ ట్రస్టు కు 1,00116 రూపాయలు మొత్తం 4,00,232 రూపాయలను తెలంగాణా వరంగలకు చెందిన హనుమంత రావు , ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు చేతులు మీదకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ విరాళ ధాత కుఆలయ సంప్రదాయ ప్రకారం.స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల నుండి వచ్చే వినతులు త్వరితగతిన పరిష్కరించండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల నుండి వచ్చే వినతులు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 10 మంది, మరో 40 మంది వినతులు ద్వారా సమస్యలను విన్నవించారని కమిషనర్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఆకుతోట వీధిలో మురుగు కాలువలు శుభ్రం చేయాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, కోటకొమ్మల వీధిలో సెట్ బాక్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు, చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ నగర్ లో కుక్కల సమస్య పరిష్కరించాలని, భవాని నగర్ లో యుడిఎస్ సమస్య పరిష్కరించాలని, సాయి విష్ణు లే ఔట్ నందు కాలువలు నిర్మించాలని, రవీంద్ర నగర్ నందు రోడ్లు, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ప్రజలు వినతులు సమర్పించారని తెలిపారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ. లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కాణిపాకం ఆలయంలో అభివృద్ధి పనులు పరిశీలించిన సీఈ

**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నూతన నిర్మాణ అభివృద్ధి పనులు లో భాగంగా నూతన అన్నదాన భవనం, వినాయక సధన్ తదితర అభివృద్ధి పనుల ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ సిఈ శేఖర్, స్థపతి పరమేశ్వరప్పలు పర్యటించి సోమవారం పరిశీలించారు. అనంతరం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా స్వామివారి పుష్కరిణి మార్పిడిపై సాధ్యసాధ్యులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం ఈ.ఓ పెంచల కిషోర్, ఈ.ఈ వెంకటనారాయణ, దేవదాయ శాఖ ప్రధాన కార్యాలయ ఈఈ గంగయ్య, భవిరి రవి, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, దేవస్థానం మాజీ చైర్మన్ నాయుడు, ఏ.ఈలు పాల్గొన్నారు.





## కలెక్టర్ కార్యాలయంలో చైల్డ్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయంలో నేషనల్ హెల్త్ మిషన్ – రాష్ట్రీయ బాల స్వస్థ్య కారిక్రమం (RBSK) చైల్డ్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్‌ను గౌరవనీయ జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.బాలకృష్ణ నాయిక్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్ డా. శ్రీనివాస్ రావు, జిల్లా సర్వేలెన్స్ అధికారి డా. హరిత, ప్రోగ్రాం అధికారి డా.పద్మావతి, వైద్యాధికారి డా. అంపిగ్నా, DEIC మేనేజర్ డా.గుణశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ చైల్డ్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ ముఖ్య లక్ష్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు గుర్తించిన పిల్లలను రెఫరల్ చేయడమే. ఈ వాహనం ద్వారా పిల్లలను –తిరుపతికి తరలించి, పూర్తి స్థాయి స్క్రీనింగ్ మరియు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైన చికిత్స పూర్తయిన తరువాత, పిల్లలను వారి సంబంధిత లేదా పాఠశాలలకు తిరిగి పంపిస్తారు. జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, "ఈ వాహనం ద్వారా పిల్లల ఆరోగ్య సమస్యలను సమయానికి గుర్తించి, అవసరమైన వైద్య సేవలను అందించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు ఆరోగ్య సిబ్బంది ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించు కోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమం NHM-RBSK కింద జిల్లాలో పిల్లల ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు సిబ్బంది, ఫీల్డ్ లెవెల్ వైద్య సిబ్బంది కలిసి ఈ వాహన సేవలను సమర్థవంతంగా ఉపయోగించాలని కలెక్టరు సూచించారు.

